MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption


## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 02 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


నిఘా వ్యవస్థ నిద్రిస్తే
క్రైమ్ మిర్రర్ కాపుగా వస్తుంది.

# నకిలీ పత్రాలతో ఉపాధ్యాయ ఉద్యోగం

- తాను ఎస్సి అయినప్పటికీ ఎస్టీ రిజర్వేషన్ లో జాబ్.
- దూర ప్రాంతం నుండి ఫేక్ కుల ధ్రువీకరణతో పట్టం..
- పుట్టిన ఊరు కాకుండా.. పొరుగు రాష్ట్రం నుండి మ్యాన్యువల్ ధ్రువీకరణ..
- స్థానంలో ఉండి దోపిడీ చేసిన ఉద్యోగం..



( క్రైమ్ మిర్రర్, స్టేట్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ తుప్పరి రఘు ):

ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని, ఓ పాఠశాలలో ఫేక్ సర్టిఫికెట్ ద్వారా ఉద్యోగం చేస్తున్న, ఓ ఉపాధ్యాయురాలి బాగోతం నేడు చర్చనియాంశంగా మారింది. తాను ఎస్సి అయినప్పటికీ తనకు సంబంధం లేని, పొరుగు రాష్ట్రం నుండి మ్యాన్యువల్ ఎస్టీ సర్టిఫికెట్ తో, ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించినట్లు ప్రచారం సాగుతుంది..!? గౌరవమైన ఉపాధ్యాయ పోస్టుకు ఇదో మచ్చ అనే చెప్పాలి. తప్పేంటో ఒప్పేంటో చెప్పాల్సిన టీచర్ లే తప్పు చేసి ఉద్యోగం సాధించటం ఏపాటి సరి అంటున్నారు ప్రజలు. ఆ సమయంలో ఉద్యోగం రావలసిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారికి అన్యాయమే జరిగిందని, గిరిజన సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. అధికారులు ఏమాత్రం విచారణ చెయ్యకుండా, అర్హత గల వ్యక్తి గొంతు కోసారని ప్రజలు మండిపడుతున్నారు. ఇదే కాకుండా టీచర్ ఉద్యోగాలలో ఇలాంటి నకిలీలు చాలానే ఉన్నారని, అర్హత కలిగి కష్టపడిన వారికి కాకుండా, పైరవీలతో పోస్ట్ సాధించిన వారిపై, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేజీల గంజాయి పట్టివేత

- బొంగులూరు రింగ్ సమీపంలో విద్యార్థులకు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు
- అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ఆదిభట్ల సిఐ రవికుమార్

2లో

## ఆర్కేపురం డివిజన్,వాసవి కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు

- ఆడపిల్లల్లో సృజనాత్మక శక్తి ఎక్కువ౦ కె ఎల్ ఆర్
- మహిళలు ఆదిపరాశక్తులుగా అన్ని రంగాల్లో రాణించాలి
- నృత్యపోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి కిచ్చెన్న సన్మానం

2లో

# ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేజీల గంజాయి పట్టివేత



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో ఆదిభట్ల పోలీసులు అక్కడికి చేరుకొని ఇద్దరిని అదుపులో తీసుకొని వారిని తనికి చేయగా వారివద్ద 10 కేజీల గంజాయిని గుర్తించారు. సుమారు 2లక్షల 50 వేల విలువ కలిగిన గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని విచారించగా ఒడిష రాష్ట్రనికి చెందిన మహిళా దేబా కబాసి,జోగి మడకమి అనే ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్, మల్కాజిగిరి లో ఉన్న పలాసి నూకరాజు అనే వ్యక్తి దగ్గరనుండి తక్కువ ధరకు గంజాయిని తీసుకువచ్చి అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వివిధ కంపెనీలకు,కాలేజీ విద్యార్థులకు విక్రయించడానికి తీసుకొచ్చామని తెలిపారన్నారు.వెంటనే వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ఆదిభట్ల సిఐ రవికుమార్.

## ఆర్కేపురం డివిజన్,వాసవి కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఆడపడుచులు చదువు, ఆటలు-పాటలతో అన్ని రంగాల్లో బాగా రాణిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా వాసవి కాలనీలో ఏర్పాటు చేసిన నృత్య పోటీల్లో పలువురు చిన్నారులు ప్రతిభ కనబరిచారు. ఆర్కేపురం డివిజన్ లో జరిగిన కూచిపూడి, భరతనాట్యంలో ఆడిపాడిన విద్యార్థినులకు మెమోంటోలతో సత్కరించారు కేఎల్ఆర్. విద్యార్థిదశలోనే వారి స్కిల్స్ ను గుర్తించి అధ్యాపక బృందం ప్రోత్సహిస్తే ఉన్నతశిఖరాలకు చేరుతారని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కె ఎల్ ఆర్ ట్రస్ట్, లీడ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించే స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యలకు పదును పెడుతున్నట్లు కాంగ్రెస్ నేతలు కొనియాడారు. ప్రతీ విద్యార్థికి చదువుతోపాటు సామాజిక,



కుటుంబ, ఆర్థిక విలువలు ముఖ్యమని లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి సహా పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి వెళ్లి.. అనంతలోకాలకు..

దుండిగల్: వినాయక నిమజ్జనోత్సవం ఓ కుటుంబంలో తీవ్రవిషాదాన్ని నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్‌కు చెందిన డొక్కా శ్రీను(35), సోని దంపతులు. వీరికి ముగ్గురు సంతానం. శ్రీను ట్రాలీఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వినాయక నిమజ్జనం సందర్భంగా శ్రీను కుటుంబం నివాసముంటున్న మార్కెట్ వీధిలో స్థానికంగా ఉండే పిల్లలు కొందరు గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఐదురోజుల పాటు పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి వినాయక ప్రతిమను నిమజ్జనం చేసేందుకు గాను శ్రీనుకు చెందిన ట్రాలీఆటోను కిరాయికి మాట్లాడుకొని పెద్ద(మోతీ) చెరువు వద్దకు వెళ్లారు. శ్రీనుతో పాటు అతని పెద్దకొడుకు జాన్‌వెస్లీ(7) కూడా నిమజ్జనోత్సవానికి వెళ్లాడు. రాత్రి 10 గంటల ప్రాంతంలో చెరువులో వినాయక ప్రతిమను నిమజ్జనం చేసిన అనంతరం ఆటోను చెరువుకట్టపై రివర్స్ తీస్తుండగా అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లి నీటమునిగి పోయింది. డోర్‌లాక్‌లు ఓపెన్‌కాకపోవడంతో తండ్రీకొడుకులు ఇద్దరు ఆటోట్రాలీ క్యాబిన్‌లో నుంచి బయటకు రాలేక జలసమాధి అయ్యారు. దీనిని ఎవరూ గమనించలేదు. త్వరగా ఇంటికి వెళ్లి ఉంటారని భావించారు. సోమవారం తెల్లవారినా ట్రాలీఆటోతో సహా తండ్రీకొడుకులు ఇద్దరూ ఇంటికి రాకపోవడంతో అనుమానించిన కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి పరిశీలించగా ఆటో చెరువులోకి వెళ్లినట్లు ఆనవాళ్లు కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో ఆటోతో సహా తండ్రీకొడుకుల మృతదేహాలను వెలికి తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





## మాట ఇచ్చి నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...

**అయోధ్యపూర్ తండా ,చిన్న ఎల్కిచర్ల,దేవుని పల్లి గ్రామాలకు కు ఆర్టీసీ బస్సుసౌకర్యం..!**

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** గత 4 ఏళ్లుగా కరోనా తర్వాత చిన్నఎల్కిచర్ల,అయోధ్య పూర్ తండా మీదుగా దేవునిపల్లి వరకు ఆర్టీసీ బస్సులు నడవక అక్కడి ప్రజలకు విద్యార్థులకు ఇబ్బందులు ఉన్న పరిస్థితి ని ఎమ్మెల్యే దృష్టికి కాంగ్రెస్ పార్టీ నేతలు శివరాజ్, మంగు లాల్,శ్రీనువాస్ నాయక్,దేపల్లి మాజీ సర్పంచ్ రాఘవేందర్ గౌడ్ మరియు గిరిజన యువకులు ఏమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు, అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సోమవారం షాద్నగర్ బస్ డిపో లో బస్సు సౌకర్యం కల్పించి స్వయంగా ఎమ్మెల్యే శంకర్ ఆర్టీసీ డీఎం చేతులమీదుగా ఆర్టీసీ బస్సు కు పూజ నిర్వహించి రిబన్ కట్ చేసి బస్సు ని ప్రారంభించడం జరిగింది, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీ బస్సు లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిన తర్వాత ఈ గ్రామాల మహిళలకు ఆర్టీసీ బస్సు లో టికెట్ లేకుండా ప్రయాణం చేసే అవకాశం కల్పించారు, అన్న మాట ప్రకారం బస్సు సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు ఆయా గ్రామ ప్రజలు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, పార్లమెంటరీ నేత కోగురి పురుషోత్తం రెడ్డి,మంగూ లాల్ నాయక్,రాఘవేంద్ర గౌడ్,శివరాజ్,శ్రీనువాస్,సాయిలు,జంగీర్,లింభ్య,అశోక్,శ్రీకాంత్,నర్సింహా,బాలరాజు,లింగం,సునీల్,బసప్ప వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్‌రూట్లో వచ్చి బైక్‌ను ఢీకొన్న టిప్పర్

అక్కడికక్కడే బైకిస్టు మృతి

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 1 : రాంగ్‌రూట్లో వచ్చి ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొవడంతో ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి శంషాబాద్‌లోని తొండుపల్లి వద్ద జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్- బెంగుళూరు జాతీయ రహదారిలో తొండుపల్లి వద్ద బ్రిడ్జిపైన రోడ్డు ప్రమాదం జరిగినట్లు సమాచారం రావడంతో వెంటనే అక్కడికి వెళ్లిన పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. శంషాబాద్ వైపు నుంచి షాద్‌నగర్ వైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని రాంగ్‌రూట్లో వచ్చిన టిప్పర్ ఢీకొవడంతో బైక్‌పై వ్యక్తి కిందపడిపోగా, తలపై నుంచి టిప్పర్ వెళ్లింది. దీంతో సదరు వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందారు. స్థానికులు చూసి టిప్పర్‌ను ఆపి చూడగా, డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడు. మృతి చెందిన వ్యక్తి కొత్తూరు మండలంలోని కుమ్మరిగూడ గ్రామానికి చెందిన బందారు రాజేశ్‌గౌడ్(33)గా గుర్తించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలపై తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు

- మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో..

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మహాదేవపూర్ బీజేపీ నాయకులు తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

**వినతి పత్రంలోని ముఖ్యాంశాలు..**

- మహాదేవపూర్ మండల ప్రభుత్వ సామాజిక హాస్పిటల్ ను 30పడకల నుండి 50పడకలకు పెంచాలి,
- అన్నారం బ్యాక్ వాటర్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించి, మళ్ళీ ఇలాంటి పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి,
- మహాదేవపూర్ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చెయ్యాలి,
- మహాదేవపూర్ మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ నుండి చౌరస్తా వరకు రోడ్ వెడల్పు చేసి సెంటర్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చెయ్యాలి
- బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలి
- అభివృద్ధి దూరమవుతున్న గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలి
- యూరియా కొరత ఇబ్బంది పడుతున్నారు రైతులకు వెంటనే యూరియా నిలువలను అందుబాటులోకి తీసుకురావాలి
- కొత్త పింఛన్ల విషయం ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి వీడి వెంటనే కొత్త పింఛన్ అమలు చేయాలి
- కౌలు రైతుకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని



చెప్పిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలి
- రాష్ట్రంలోనీ ప్రతి మహిళకు నెలకి 2500 రూపాయల మహాలక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలి.
- వికలాంగులకు 6000మరియు వృద్యాప్త, ఒంటరి మహిళలకు 4000రూపాయలు ఫించన్ వెంటనే అమలు చెయ్యాలి,
- ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కేవలం మండలంలోని ఒక పైలట్ గ్రామమే కాకుండా అన్ని గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు, సిరిపురం శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులు అంకరి రాజేందర్, మండల కార్యదర్శులు గుజ్జుల శంకర్, లింగంపల్లి వంశిధర్ రావు, బల్ల శ్రావణ్ కుమార్, కోశాధికారి ఉదారి పూర్ణచందర్, కార్యదర్శి బంధుగుల సంతోష్, కిసానమోర్చా మండల అధ్యక్షులు ఓడేటి బాలిరెడ్డి, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, ఆడప లక్ష్మీనారాయణ, కొక్కు రాకేష్, నేన్నాల రాకేష్, హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాసాల వెంకన్న మృతి బాధాకరం

- ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్%శీ%,సెప్టెంబర్ 01(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్%శీ% మండల కేంద్రం చెందిన రాసాల వెంకన్న ఆకస్మికంగా ఆదివారం మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ ఆర్థిక సహాయం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,సింగల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ, సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, రత్తిపల్లి యాదయ్య, బాకారం గణేష్, గొల్లూరి బిక్షపతి, గొల్లూరి పెద్ద బిక్షం, బల్లూరి శివ, మాజీ వార్డ్ మెంబర్ చెరుకుపల్లి



భాస్కర్, మరోగొని శంకర్ గౌడ్, రేవనపల్లి గోపాల్, బద్దుల యాదగిరి, శిఖల మెట్ల హేమేందర్, అంతటి స్వామి, గొల్లూరి సీతయ్య, గవ్వల నరసింహ, సిపిఐ నాయకులు గొల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పస్తులుండి క్యూకట్టిన...యూరియా కోసం అన్నదాతలకు తప్పని తిప్పలు

- మునుగోడులో బారులు తీరిన రైతన్నలు
- 1 బస్తతో నిరాశతో వెనుదిరిగిన రైతన్నలు
- పోలీస్ పహారా మధ్యలో యూరియా పంపిణీ
- పడిగాపులు కాసిన సరిపడ లేకపోయే



మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి : యూరియా కోసం అన్నదాతల అవస్థలు తప్పడం లేదు..వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగిపోవడం జరిగింది..యూరియా కొరతతో రైతన్నలు పస్తులుండి క్యూలైన్ లో వున్న దొరకని పరిస్థితి ఏర్పడ్డది. మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతన్నలు సోమవారం ఉదయం నుండే సొసైటీ వద్దకు చేరుకొని రైతులు క్యూకట్టారు..222 బస్తాలు 10 టన్నుల యూరియా సొసైటీకి రావడం జరిగింది..వివిధ గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసు పహరా మధ్యలో కేవలం రైతుకు ఒక బస్తా మాత్రమే పంపిణీ చేశారు..తమకు సరిపడ యూరియాను అందించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.. మునుగోడుకు 150 టన్నుల యూరియా వస్తేగానీ సరిపోని పరిస్తితి ఏర్పడ్డది.ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ వెంటనే యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వానికి రైతన్నలు మొరపెట్టుకొంటున్నారు...సొసైటీ వద్ద పరిస్థితిని ఏవో పద్మజ పరిశీలించారు..ఎవరు ఆందోళన చెందొద్దని రైతులందరికీ సరిపడా యూరియా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.. ఏ ఎస్సై వెంకటేశ్వర్లు,పోలీసు సిబ్బంది,ఏఈఓ,సొసైటీ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేసిన

- 98 వ బూత్ బిజెపి శ్రేణులు

సంస్థాన్ నారాయణపూరం, సెప్టెంబర్ 01(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర%శీ% మండల కేంద్రానికి చెందిన బిజెపి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల నరేష్ సాగర్ తండ్రి రాసాల వెంకన్న సాగర్ నిన్న మరణించారు విషయం తెలుసుకున్న 98 వ బూత్ బిజెపి శ్రేణులు నిరుపేద కుటుంబమైన రాసాల వెంకన్న సాగర్ కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాసాల వెంకన్న కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో రాసాల యాదయ్య, బద్దం యాదయ్య,గొల్లూరి యాదగిరి, సంగిశెట్టి లక్ష్మీ నారాయణ,సికిలమెట్ల వెంకటేశం,నేర్లకంటి నాగరాజు, ఉప్మాగుల గిరి,సుర్వి శ్రీశైలం గౌడ్, గవ్వల వెంకటేష్ యాదవ్,చింతల గణేష్, బద్దం అంజి,ఆవుల రాజు, బద్దం గిరి,వీరమళ్ళ అరుణ్,గొల్లూరి వేంకటేష్, గొల్లూరి సాయి సాగర్,బద్దం ప్రసాద్,గొల్లూరి చింటూ, యశ్వంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.


# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి

క్రైమ్ మిర్రర్,మంగపేట: స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి హామీలను విస్మరించి కాలయాపన చేస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన ఎజెండాగా పోరాటం సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు వాడవాడనా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను, బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చెయ్యాలని కోరారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ-బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్



**సంస్థాన్ నారాయణపూరం, సెప్టెంబర్ 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర%శీ% మండల ప్రజలకు సెప్టెంబర్ 07 ఆదివారం రోజు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపూర్ మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడును ఉచిత వైద్య శిబిరం వేదిక నారాయణపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమయం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుంది. 50 సంవత్సరాల వయసు పైబడిన వారు ఇట్టి అవకాశం సద్వినియోగపర్చుకోగలరు... ముఖ్య గమనిక -కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారు..ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థినిలకు దుస్తుల పంపిణీ




**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం కస్తూర్బా పాఠశాలలో 60 మంది పేద విద్యార్థినులకు డ్రెస్సులను పంపిణీ చేయడం జరిగింది,స్థానిక వ్యాపారావేత్త పుట్నాల భగవాన్ సెట్ %ఽ%బ్రదర్స్ వారి మాతృమూర్తి మొదటి వర్ధంతి సందర్బంగా విద్యార్థులకు డ్రెస్సులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణ,కార్యదర్శి బాలు,రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్,సభ్యులు లక్ష్మీనారాయణ,రాజు సెట్,శేఖర్ సెట్,కాశిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరిత,వ్యాయమ ఉపాధ్యాయిని అనిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు- చిలువేరు(పాల) అంజయ్య



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 01(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ అమోదం తెలపడం చరిత్రాత్మకమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు (పాల) అంజయ్య పత్రిక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీల్లో రిజర్వేషన్లపై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దేశ రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమైందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీల్లో పండగ వాతావరణం సంతరించుకుందని ఆయన తెలిపారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం: డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

- మునుగోడులో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ
- సబ్బండ వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని,ప్రతి కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది అని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు..ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇంచార్జీ తహశీల్దార్ నరేష్ అధ్యక్షతన జరిగిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమములో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి 66 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనునిత్యం మునుగోడు అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి కి మీ సహాయసహకారాలు కావాలన్నారు..గురుకుల పాఠశాలలను కూడా తన సొంత నిధుల నుండి అబివృద్ధి చేస్తున్నారని అన్నారు..ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే అండగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు...ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్య తీసుకుంటుందని అన్నారు..ఇంచార్జీ తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ..పేదింటి ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు చెక్కులు అందజేయడం చానా సంతోషకరమని,ఎలాంటి అవకతవకలు జరుగకుండా పారదర్శకంగా,ప్రతి ఒక్క పేదింటి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని,ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు వినియోగించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమములో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు,కుంభం చెన్నారెడ్డి,మిరియాల వెంకటేశ్వర్లు,వేమిరెడ్డి విజేందర్ రెడ్డి,వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,కుంభం చెన్నారెడ్డి,మందుల బీరప్ప,ఆరేళ్ల సైదులు,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారిన ఏండ్ల కాలం నాటి విద్యుత్ వైర్లను తొలగించాలి

- కొత్త వైర్లను బిగించాలి... ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలి...
- తరచుగా ఏర్పడే విద్యుత్ అంతరాయాన్ని నివారించాలి.
- శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** స్థానిక విద్యుత్ స్థంభాల ద్వారా వినియోగ దారుల ఇండ్లకు, వీధులకు విద్యుత్ సరఫరా చేస్తున్న విద్యుత్ వైర్లు తెగి పడుతున్నాయని, వెంటనే వాటిని తొలగించి కొత్త వైర్లను ఏర్పాటు చేయాలని శంకర్ పల్లి సేవా ఫాడేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ విషయమై సోమవారం నాడు శంకర్ పల్లి మండల ఏఈ కి, మున్సిపల్ కార్యాలయం మేనేజర్ కు వినతి పత్రం అందిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరెంటు బిల్లులను మాత్రం ప్రతీ నెల తప్పకుండా వసూలు చేస్తారు కాని పాడైన వైర్లను, తెగిపడడానికి సిద్ధంగా ఉన్న వైర్లను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. బిల్లలు వసూలు చేస్తున్నంత శ్రద్ధగా ప్రజల ప్రాణాలపై భాద్యత ఉండాలన్నారు. స్థానికి మున్సిపల్ లోని ప్రతీ వార్డులలోని స్థంభాల వైర్లను శ్రద్ధగా పరిశీలించి తనిఖీ చేయాలన్నారు. ప్రమాద కరంగా ఉన్న వాటిని తొలగించి కొత్త వైర్లను వేయాలన్నారు. ఇంకా అవసరమైన వైర్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని డిమాండు చేశారు. లేకుంటే ప్రజలకే కాక ఎంతో భవిష్యత్తుగల చిన్నారులకు కూడా కరెంట్ షాక్ తో ప్రమాదం పొంచివుండే అవకాశం ఉందన్నారు. సుమారు గత ఎనిమిది నెలల నుండి తరచూ కరెంటు గంట గంటకు పోవడం రావడం జరగుతూ ఉండడంతో ఆసుపత్రులు, పాల వ్యాపారులు, జీరాక్స్ సెంటర్లు, పిండి గిర్ని, డయాగ్నస్టిక్ సెంటర్ల వారికి తీవ్ర అంతరాయం కలగడమే కాక వారికి జీవనాధారమైన ఎలెక్ట్రిక్ పరికరాలు పాడైపోతున్నాయన్నారు. కాబట్టి ఇంకా అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అండ్ ,ఎల్ బి కే కరాటే అకాడమీ ఫౌండర్ రవీందర్ లంటు ,మహేందర్ రెడ్డి, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరంపై ప్రభుత్వం అనవసరంగా ఆరోపణలు చేస్తుంది

- జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కాలేశ్వరం ప్రాజెక్టు విచారణను సిబిఐకి అప్పగించలాన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాలేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం అనవసరంగా రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారం వెంకట్ రెడ్డి,వాసరి రమేష్,విజయ్,శ్రీనివాస్ రెడ్డి,నర్స గౌడ్,కరీం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ

**కేశంపేట,( క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచినీరు అందించాలని ఉద్దేశం తో టిఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ వాటర్ పిల్టర్ నీ అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. సోమవారం మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన సాజిద్ 35 వేల విలువగల వాటర్ ఫిల్టర్ ను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసి గ్రామస్తులు ఉపాధ్యాయులతో కలసి ప్రారంభించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అరుణ్, శ్వేత,శివాలీల రామస్వామి, సోమరాజు, అశోక్ సురేష్, కడారి జంగయ్య, బాల్ రాజ్ ,లక్ష్మీ నారాయణ, లింగం, నవీన్, మహేష్, శేఖర్, శ్రీను, లక్ష్మయ్య, షబీర్, కిరణ్, వెంకటేష్, దశరథ్, మల్లేష్ యాదవ్, ఎద్దు శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పరామర్శ

**నూతనకల్( క్రైమ్ మిర్రర్)ద:** ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ కుటుంబాలను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సోమవారం పరామర్శించారు. వెంకేపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగిడి రమేష్ తండ్రి బుచ్చిరాములు తో పాటు అదే చెందిన తీగల జగదీశ్వర్ రెడ్డి గుండెపోటుతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈనాటి కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్, బత్తుల సాయిల్ గౌడ్, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బత్తుల విజయ్ కుమార్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ కన్వీనర్ చూడి లింగారెడ్డి, బత్తుల విద్యాసాగర్, వీరు యాదవ్ కనకటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తే జీర్ణించుకోలేకపోతున్న విపక్ష పార్టీల నేతలు

**కాంగ్రెస్ నేత జక్కలి ఐలయ్య యాదవ్**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 01(క్రైమ్ మిర్రర్):** బడుగు బలహీన వర్గాలకు స్థానిక సంస్థలో 42 శాతం రాజకీయ రిజర్వేషన్ లు కలిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్య ఉద్యోగులతో పాటు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాన్ని రాష్ట్రంలోని ప్రధాన విపక్ష పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా కులగనన చేయడంతో పాటు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి చట్టం చేయడం బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికే నిదర్శనం , స్థానిక ఎన్నికలలో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు అడ్డంకి గా ఉన్న కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన 50శాతం సీలింగ్ చట్టాన్ని సవరణ చేస్తూ ఆర్డినెన్స్ ఇవ్వడం హర్షనీయమన్నారు. దానికి గవర్నర్ ఆమోదం తెలపకపోవడంతో మళ్లీ అసెంబ్లీలో సవరణ బిల్లు పెట్టడం తో బీసీ రిజర్వేషన్ల పట్ల ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తుందని చెప్పారు. స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న రిజర్వేషన్లను బిఆర్ఎస్ ప్రభుత్వం 20 శాతం చేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని బిఆర్ఎస్ అడ్డుకోవాలని కుట్ర చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు బీసీల ఆదరణ మరింత పెరుగుతుందనే అక్కాసు తోనే బీజేపీ రాష్ట్రపతి వద్ద బీసీ బిల్లు పెండింగ్ పెట్టించిందని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కారంటోతు శ్రీరామ్ నాయక్,లాలూ, రవీందర్,గోపి తదితరులు ఉన్నారు

# యూరియాకు తప్పని తిప్పలు...!







**రైతుల ఆందోళన.** **కేశంపేటలో హంగామా.**

**కేశంపేట, (క్రైమ్ మిర్రర్):** ఆరుగాలం కష్టపడి పంటలు వేసిన రైతులకు అదను సమయంలో యూరియా దొరకక తిప్పలుగా మారింది. యూరియా కోసం రైతులు మండల కేంద్రంలోని అధికారుల తీరుపై ఆందోళన చేశారు. సోమవారం కేశంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద యూరియా కోసం స్లిప్పులు అందజేస్తున్నారన్న సమాచారంతో రైతులు ఉదయం నుంచి బారులు తీరారు. అయితే మండలానికి సరిపడినంతగా యూరియా రాకపోవడంతో హంగామా మొదలైంది. రైతుల పంటలకు సరిపడా యూరియాను అందించడం లేదని, అందుకోసం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటలేరని వాపోయారు. యూరియా తక్కువగా ఉండి రైతులు అధిక సంఖ్యలో రావడంతో అక్కడ కొద్దిసేపు గలాట ఏర్పడింది. అక్కడికి చేరుకున్న పిఎసిఎస్ చైర్మన్ గండ్ర జగదీశ్వర్ గౌడ్ ను రైతులు చుట్టుముట్టారు. మండల వ్యవసాయ అధికారి శిరీష కూడా అక్కడికి చేరుకొని యూరియా అందరికీ అందుబాటులో ఉందని ఎవరు ఆందోళన చెందవద్దని అనడంతో రైతులు ఆగ్రహించారు. యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటే ఉదయం నుంచి తిండి తిప్పలు లేకుండా క్యూ లైన్ లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుందని మహిళా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు మండలానికి కావాల్సిన యూరియాను ముందస్తుగా పంటలకు సమకూర్చకుండా ప్రణాళికలను సిద్ధం చేసుకోలేదని, ప్రణాళికలు సిద్ధం చేసుకుని పై అధికారులకు పంపించినట్లయితే యూరియా కొరత ఉండేది కాదని రైతులు పేర్కొన్నారు. పరిస్థితిని గ్రహించిన మండల వ్యవసాయ అధికారి శిరీష జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్లో సమాచారం తెలియజేశారు. త్వరలోనే మండలానికి యూరియాను అందిస్తానని జిల్లా అధికారి హామీ ఇచ్చినట్టు మండల వ్యవసాయ అధికారి శిరీష రైతులకు తెలిపారు. అనంతరం స్లిప్పుల కోసం రైతులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు. రైతులకు యూరియా లేకపోవడంతో చాలాసేపటి వరకు మండల కేంద్రంలో హంగామా చెలరేగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలోని ఉన్న రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వినాయక మండపాలకు బియ్యం బస్తాల పంపిణీ..

**కేశంపేట, (క్రైమ్ మిర్రర్):** గణేష్ ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాలకు బియ్యం బస్తాలను బిజెపి యువ నాయకులు పాలాది శ్రీనివాస్ సోమవారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి 15 మండపాలకు బియ్యం పంపిణీని చేశారు. ఈ కార్యక్రమంలో తెలుకల గెలవారెడ్డి , తట్టేపల్లి నరసింహా,ఎలుగని యాదగిరి,చుక్క రాజు, లేకపోతుల శివ,రొయ్యల అనిల్ పాల్గొన్నారు.



## ఏకదంతుడి సన్నిధిలో అన్నదానం



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 1:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఏవీనగర్ ఫేజ్–1లో నెలకొల్పిన గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయి. సోమవారం అనంత దేవరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ వార్డు మెంబర్ బొడ్డు శ్రీను, చిన్నారెడ్డి, గణేష్, రాజిరెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్, యాదగిరి, శేఖర్, కుమార్, బాలు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ లేని యూరియా కొరతను ఉందని తప్పుడు ప్రచారాలు చేయిస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి లభిస్తున్న మద్దతును చూసి ఓర్చుకోలేక స్థానిక ఎన్నికల్లో అప్రతిష్ట పాలు చేయాలని బూటకపు ఆరోపణలు చేయిస్తుందని రాష్ట్ర రాజధానిలో బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులో వెలగబెట్టిన లక్ష కోట్ల కుంభకోణాన్ని దేశంలో మోడీ సర్కార్ చేసిన ఓటు చోరీని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ పై జీర్ణించుకోలేక బీఆర్ఎస్ అసత్యపు ఆరోపణలతో ఎదురు దాడి చేయాలని చూస్తుందని ఆరోపించారు.యూరియా కొరత అంటూ పక్కదారి పట్టిస్తున్న విషయం ప్రజలకు తెలుసునని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి ఓటుతో రైతులు,రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## వై ఆర్ ఎం కళాశాలలో...

**ఘనంగా గణేష్ నిమర్జన వేడుకలు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణంలోని వై ఆర్ ఎం కళాశాలలో సోమవారం గణేష్ నిమజ్జనం, ఉట్లు కొట్టె కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు విద్యా విజ్ఞానంతో పాటు భగవంతుని ఆశీస్సులు పొంది అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ సదానందం గౌడు లెక్చరర్స్ ముఖ్య అతిథులను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాదయ్య, బాలరాజ్, రామకృష్ణ ,శ్రీనివాస్, ఉమేష్, శ్రీశైలం, ఇదమయ్య , హుస్సేన్, భాగ్యలక్ష్మి శరత్ , వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.




## 100 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రాజెక్టు నిజాంసాగర్ ప్రాజెక్టు:పోచారం శ్రీనివాస్ రెడ్డి





**నిజాంసాగర్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా వరద ప్రధాని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టును సోమవారం పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు.నిజాంసాగర్ ప్రాజెక్టులోకి పోచారం,ఘనపూర్ ల నుండి భారీగా వరద నీరు రావడంతో నిజాంసాగర్ నుండి గేట్లు ఎత్తి నీరు మంజీరా నదిలోకి వదలడంతో సోమవారం నిజాంసాగర్ ప్రాజెక్టు వద్దకు చేరుకుని ప్రాజెక్టును,వరద గేట్లను,కాలువలను స్థానిక మరియు బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టు ఇంజనీర్లతో ప్రాజెక్టు సంబంధించిన రక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టు పటిష్టంగా ఉందని ఎటువంటి ఇబ్బంది లేదని ఇంజనీర్లు తెలిపారు,దానితో పోచారం సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....ఈ సంవత్సరం కూడా నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నిండినది,వానాకాలం,యసంగి పంటలకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందించవచ్చని,రైతులు సాగునీటిని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు.ప్రపంచంలోనే మొట్టమొదటి భారీ నీటిపారుదల ప్రాజెక్టు నిజాంసాగర్ ప్రాజెక్టు అని,భారీ వర్షాలు,వరదలు వచ్చిన ప్రాజెక్టు పటిష్టంగా,సురక్షితంగా ఉందని తెలిపారు.రాబోయే రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,మంజీరా నది లోకి పెద్ద ఎత్తున నీటిని విడుదల చేసే క్రమంలో మంజీరా నది పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు తెలిపారు.కేంద్రం నుండి రావలసిన యూరియా సరఫరా ఆలస్యం అవుతుండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తుందని తెలిపారు.భారీ వర్షాల కారణంగా రైతులు నష్టపోయారని,ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని,అధికారులు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని,వారికి లబ్ధి చేకూర్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం గంగాధర్,నర్ల సురేష్,ఎజస్,రామకృష్ణ,మోహన్ నాయక్,ప్రాజెక్టు అధికారులు సాకేత్,సోలోమన్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 15బి బ్లాక్,18బి బ్లాక్,21బి బ్లాక్, ప్రగతి నగర్ మీ సేవ వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్దకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వినాయక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను మహా గణపతి మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ విఘ్నేశ్వర స్వామి వారిని ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, మాయ రాజయ్య, గంగుల రాజిరెడ్డి, దొడ్ల రామిరెడ్డి, విష్ణు గుప్త, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనర్సయ్య, వెంకట్ రెడ్డి, పంతం వెంకటేష్, డాకురి అక్కిరెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, అన్వేష్ నాయుడు, హనుమంత్ రెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, రాజనర్సింహ రెడ్డి, శ్రీనివాస రావు, దొడ్ల సాయి రెడ్డి, ప్రసాద్, అజయ్ తివారి, ప్రకాశ్, ఉపేందర్, కూర జగదీశ్వర్, వెంకట్ రెడ్డి, అనిల్, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్, మహిపాల్ రెడ్డి, రవి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, మంజుల, భూ లక్ష్మీ, నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఒక లక్ష ఒక్క రూపాయికి గణనాధుని లడ్డును దక్కించుకున్న 93 బ్లాక్ ప్రెసిడెంట్ జయకుమార్ గుప్త



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** కొల్లురు ఫేస్ 2, కేసీఆర్ నగర్ లోని 93 బ్లాక్ వినాయకుడి లడ్డు ను ఒక లక్ష ఒక్క రూపాయికి బ్లాక్ ప్రెసిడెంట్ ఎల్లకొండ జయకుమార్ గుప్త దక్కించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 93..బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో గణనాధుని లడ్డును ఒక లక్ష ఒక్క రూపాయికి జయకుమార్ పాడుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం జయకుమార్ మాట్లాడుతూ విఘ్నేశ్వరునికి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని, గణనాధిని ఆశీర్వాదంతో లడ్డును దక్కించుకివడం తన అదృష్టమన్నారు. బ్లాక్ లోని ఇంటి యజమానులందరు తమ పూర్తి సహకారాలను అందిస్తున్నారని, వారి సహకారంతో 93..బ్లాక్ ను మరింత అభివృద్ధి చేస్తానని జయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, 93 బ్లాక్ ఇంటి యజమానులు పాల్గొన్నారు.

# అమోర్ హాస్పిటల్స్‌లో అరుదైన డి 9– ఎల్ 3 స్పైనల్ డికాంప్రెషన్, డి 11 ట్యూమర్ తొలగింపు

- స్టేజ్-ఫోర్ థైరాయిడ్ క్యాన్సర్ కోసం థైరాయిడెక్టమీ విజయవంతం
- బహుళ విభాగాల నిపుణుల సమన్వయంతో 60 ఏళ్ల రోగి ప్రాణం కాపాడిన అరుదైన శస్త్రచికిత్స
- అమోర్ హాస్పిటల్ వైద్యరంగంలో ఓ కొత్త వరవడిని సృష్టించింది
- అమోర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ కిషోర్ రెడ్డి





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ నగరంలోని కూకట్ పల్లి వై జంక్షన్ లో గల అమోర్ హాస్పిటల్స్ వైద్యరంగంలో మరో కీలక మైలురాయిని నమోదు చేసింది. అరుదైన, అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ శస్త్రచికిత్సలో స్పైనల్ డికాంప్రెషన్, స్టెబిలైజేషన్, ట్యూమర్ తొలగింపు, థైరాయిడ్ క్యాన్సర్ తొలగింపు ఒకేసారి నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స జీడిమెట్లకు చెందిన 60 ఏళ్ల ఈశ్వర్ రావుపై విజయవంతంగా నిర్వహించబడింది. ఈ విజయాన్ని ప్రకటిస్తూ బాలానగర్ మెట్రో సమీపంలోని వై జంక్షన్‌లో అమోర్ హాస్పిటల్స్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో డి9%-% ఎల్3 డికాంప్రెషన్, స్టెబిలైజేషన్‌తో పాటు డి11 ట్యూమర్ ఎక్సిజన్, ఫిక్సేషన్, ఆ తరువాత వెంటనే ప్రధాన థైరాయిడ్ క్యాన్సర్ తొలగించడానికి టోటల్ థైరాయిడెక్టమీ చేశారు. ఇలాంటి బహుళ విభాగాల శస్త్రచికిత్సలు ఆర్థోపెడిక్, న్యూరోసర్జరీ, సర్జికల్ ఆంకాలజీ నిపుణుల సమన్వయం అవసరం అవుతుంది. ఇవి చాలా అరుదుగా జరుగుతాయి. వెన్నెముకతో పాటు థైరాయిడ్ గ్రంథి కలిసినందున ఈ శస్త్రచికిత్స అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణించబడుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అమోర్ హాస్పిటల్స్ స్థాపకులు శస్త్రచికిత్స బృందానికి నాయకత్వం వహించిన డా. కిషోర్ బి. రెడ్డి మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్స అమోర్ హాస్పిటల్స్ ఆధునిక, బహుళశాఖల వైద్య సేవల పట్ల ఉన్న కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. స్పైనల్ డికాంప్రెషన్, ట్యూమర్ తొలగింపు, థైరాయిడ్ క్యాన్సర్ కోసం టోటల్ థైరాయిడెక్టమీ కలిపిన ఈ శస్త్రచికిత్స అత్యంత సవాలుతో కూడుకున్నది. దీనికి కచ్చితత్వం, ప్రణాళిక, టీమ్‌వర్క్ అవసరం. మా సహచరులు సాధించిన ఈ విజయంపై నాకు గర్వంగా ఉందని అన్నారు. స్పైనల్ శస్త్రచికిత్స భాగాన్ని నిర్వహించిన సీనియర్ న్యూరోసర్జన్ డా. ముజాహిద్ మాట్లాడుతూ "డి 11 స్థాయిలో ఉన్న ట్యూమర్ వెన్నుపూసపై తీవ్ర ఒత్తిడి పెంచుతూ పక్షవాతం వచ్చే ప్రమాదం కలిగించింది. ట్యూమర్‌ను విజయవంతంగా తొలగించడం, వెన్నుపూసను స్థిరపరచడం ద్వారా ఒత్తిడి తొలగించబడింది. అలాగే వెన్నెముకకు కొత్తగా స్థిరత్వం తీసుకువచ్చామని వివరించారు. థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్సను డా. పూజిత, డా. కళ్యాణ్ కలిసి నిర్వహించారు. డా. పూజిత మాట్లాడుతూ: "స్పైనల్ శస్త్రచికిత్స అనంతరం రోగికి థైరాయిడ్ గ్రంథిలో ప్రైమరీ క్యాన్సర్ ఉండటంతో పాటు ఇది ఛాతీ వరకు విస్తరించిందని, అందువల్ల మేము టోటల్ థైరాయిడెక్టమీ చేపట్టామని అన్నారు. ఈ శస్త్రచికిత్స క్రమపద్ధతిలో జరగడం దీన్ని అరుదుగా చేసింది. కానీ రోగి బాగా భరించారు. ఇది సమగ్ర శస్త్రచికిత్స ప్రణాళిక ఎంత ముఖ్యమో చూపిస్తుందని తెలిపారు. రోగి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబ సభ్యునికి కొత్త జీవితాన్ని ఇచ్చిన అమోర్ హాస్పిటల్స్ వైద్యులకు, సిబ్బందికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ల అంకితభావం, 24 గంటల సంరక్షణ, భరోసా మాకు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం ఇచ్చాయని అన్నారు. ఈ అరుదైన విజయానికి డా. జగదీష్ (అనస్థీషియా), ఆపరేషన్ థియేటర్ నర్సులు పురభి, రేణుక, సమర్, ఐసీయూ బ్యాకప్ టీమ్ డా. ప్రథూష, మొత్తం వైద్య సిబ్బంది కృషి కారణమని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సతో అమోర్ హాస్పిటల్స్ ఆధునిక వైద్యంలో మరల కొత్త ప్రమాణాలను సృష్టించింది. అమోర్ హాస్పిటల్స్ గురించి హైదరాబాద్‌లో అగ్రగామి వైద్యసంస్థల్లో ఒకటైన అమోర్ హాస్పిటల్స్, రోగి కేంద్రిత దృక్పథం, ఆధునిక సాంకేతికత, బహుళశాఖల నైపుణ్యంతో పేరుగాంచింది. క్లిష్టమైన, అరుదైన శస్త్రచికిత్సలను అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యంగా, ఈ ఆసుపత్రి వైద్యరంగంలో కొత్త ప్రమాణాలను స్థాపిస్తోంది.

# హిందు సేన యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో గణనాధుని దర్శించుకున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని ముస్కీపేట్ లో హిందు సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా "హిందు సేన" యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరారు. అలాగే తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు సేన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, అమీర్, జగదీష్, సాయి, సతీష్ , కమిటీ సభ్యులు కలిసి శాలవతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అనిల్ సుదర్శన్, జగన్, కిరణ్, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





# గణనాథుడి కృపతో అన్నదాన మహోత్సవం

- గాజుల రామారం డివిజన్ పోచమ్మబస్తిలో అన్నదాన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ పరిధిలోని పోచమ్మబస్తిలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తుల విశేష స్పందనతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొని గణనాథుని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజుల రామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్, గోపాల్ గౌడ్, ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఘనంగా నిర్వహించారని, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా, ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, దాసు, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేష్, శేఖర్, భరత్, జీవన్, ఉల్లాస రెడ్డి,అనిల్, వంశీ, సాయి నవదీప్, కార్తీక్, ఉపేందర్, శివ, జర్నలిస్టులు పెంటయ్య, పీట్ల శివకుమార్, పాండు ముదిరాజ్, గణేష్, నరేష్, జెల్ల శివ, శివ ముదిరాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గణేష్ మండపాన్ని సందర్శించిన మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** వినాయక నవరాత్రుల్లో భాగంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ పరిధిలోని వైడబ్ల్యూఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్) అధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సోమవారం ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైడబ్ల్యూఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్)సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, శ్రీనివాస్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

# మాదారం – రాచాలపల్లికి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని...

- రేపు మాదారం నుంచి ఊరుకొండ మండల కేంద్రానికి బిజెపి పాదయాత్ర
- పాల్గొననున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(ఊరుకొండ): కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఎన్నికలకు ముందు నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో అలసత్వం వహిస్తుందని.. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అదేవిధంగా మాదారం గ్రామం నుంచి ముచ్చర్లపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఊరుకొండ మండల బిజెపి అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రేపు బుధవారం రోజు ఉదయం 10 గంటలకు మాదారం గ్రామం నుంచి ఊరుకొండ మండల కేంద్రానికి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాదయాత్రకు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు, మండల ప్రజలు మాదారం గ్రామ ప్రజలు, రాచాలపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు.

# సెప్టెంబర్ 9న సన్నాహక సభ



మునుగోడు క్రైమ్ మిర్రర్: ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యములో సెప్టెంబర్ 9 న మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నియోజకవర్గ ఇంచార్జీ మేడి శంకర్ మునుగోడులో జరిగిన సమావేశములో పాల్గొని మాట్లాడుతూ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు..

## పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 1000 భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): ఖమ్మం నగరంలోని శాంతినగర్ ఏరియాలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారిచే నిర్వహించబడుతున్న శ్రీ గణేష్ ఉత్సవాల్లో భాగంగా పల్లా కిరణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. పల్లా కిరణ్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం నాకు ఎంతగానో ఇష్టమైన విషయం.

# ప్రగతి నగర్ వన్ లో వెలసిన గణపతికి ఘనంగా పూజలు

- 2000 మందికి అన్నదానం నిర్వహించిన ప్రగతి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు
- విఘ్నాలను దూరం చేసి విజయాలను దరి చేర్చేవాడు వినాయకుడు
- జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (క్రైమ్ మిర్రర్): మొదటి పూజ అందుకునే విఘ్నేశ్వరుడు విఘ్నాలను దూరం చేసి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు ఆహ్వానం మేరకు జగద్గిరిగుట్ట సిఐ నరసింహ, సబ్ ఇన్స్పెక్టర్ శివాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని అన్నారు. అందుకే ఆయనను విగ్నేశ్వరుడు అంటారు. ఎంతోమంది దేవుళ్ళు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆది దేవుడిగా కొలుస్తారు. సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు దిలీప్ కుమార్ గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, పంతం వెంకటేశ్వర్లు, రవికుమార్ యాదవ్, వాణి, అనిత శ్రీనివాస్ ముదిరాజ్, రవికుమార్ యాదవ్, బాలరాజు, పవన్ కుమార్ యాదవ్, యూత్ కమిటీ సభ్యులు అఖిల్ వర్ధన్, కపిష్, సుజిత్, కిరణ్, సూర్య తేజ్, తరుణ్, సాయి సుజన్, సాత్విక్, జీవన్, ఆదిత్య, మహిళా భక్తులు వాణి, అనిత, స్వాతి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాడుగులపల్లి మండల కేంద్రంలో యూరియా కోసం రైతుల నిరసన

**నార్కట్పల్లి - అద్దంకి హైవే పై భారీ గా ట్రాఫిక్ జామ్...**


**రైతులకు నచ్చ చెప్పి ట్రాఫిక్ ను క్లియర్ చేసిన పోలీసులు**



క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, (మాడుగులపల్లి:) నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో యూరియా కొరత రైతుల ఆగ్రహానికి దారితీసింది. మండల కేంద్రంలోని పీఎసీఎస్ కార్యాలయం వద్ద ఉదయం నుంచే యూరియా కోసం రైతులు బారులు తీరి నిలబడినా సరిపడా ఎరువులు అందకపోవడంతో ఉద్రిక్తత చెలరేగింది. నాటు వేసి నెలరోజులు కావస్తున్నా అవసరమైన యూరియా దొరకకపోవడంతో చేసేదేమీ లేక చివరికి రైతులు నార్కట్పల్లి%-%అద్దంకి జాతీయ రహదారిపైకి దిగిపడి నిరసన బాట పట్టారు. దీంతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాల క్యూలు కిలోమీటర్ల మేరగా నిలిచిపోయాయి. అత్యవసర సేవల వాహనాలు కూడా ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో రైతులను నచ్చజెప్పి రోడ్డుపై నుండి వెళ్లగొట్టే ప్రయత్నంలో పోలీసులు శతవిధాలుగా శ్రమించినా రైతులు మాత్రం యూరియా తక్షణం అందుబాటులోకి తేవాలని పట్టుబట్టారు. "పంటలు పెరిగాయి%ఔ% యూరియా లేకపోతే కష్టాలు వృథా అవుతాయి. అధికారుల మాటలు కాదు, యూరియా కావాలి" అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరతను తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే ఇలాంటి నిరసనలు మరింత తీవ్రంగా కొనసాగుతాయని రైతులు హెచ్చరిస్తున్నారు. పోలీసుల హామీ మేరకు ధర్నాను విరమించడంతో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు పోలీసులు.

# కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి: తల్లోజు ఆచారి

**అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన ఎండి ఆరిఫ్**



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ప్రజలు కుల మతాలకతీతంగా ప్రశాంతమైన వాతావరణంలో కలిసిమెలిసి పండగలు జరుపుకోవాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సూచించారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ వర సిద్ధి వినాయక స్వామి దగ్గర వెల్జాల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు ఎండి ఆరిఫ్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆచారి కి ఎండి ఆరిఫ్ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సాదక్ అలి, బొడ్డు పల్లి వెంకటయ్య, మల్లేష్ గౌడ్, సుదర్శన్ ముదిరాజ్, శానమోని పాండు, బక్కి కుమార్, నీలకంఠ పాండు, పద్మ అనీల్, శేఖర చారి, శేఖర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కల్వకోలు యాదగిరి, రాము, రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం, రవి, ఆంజనేయులు, కమిటీ సభ్యులు నీరడి పాండు, తిరుపతయ్య, శ్రీను, సత్యం, రమేష్, శ్రీకాంత్, శేఖర్, ఆంజనేయులు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.